జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :155 పేజీలు 8 వెల : 5 ఆదివారం 22 మార్చి 2026






# కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి



**ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు**

**తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు**

శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం ఘనంగా స్వాగతించి, వేదాశీర్వచనం చేసిన పండితులు వెంగమాంబ అన్నసత్రంలో భక్తులకు ఆహారం వడ్డింపు ఎఐ ద్వారా దర్శనం సులువు చేసే చర్యలు భక్తులను నేరుగా కలుసుకుని చర్చించి చంద్రబాబు

2లో..



# పశు పోషకులకు ఊరట

**రుసుములపై సడలింపులు జారీ**

**మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి**

ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

2లో..

# జగన్ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా

**అరసవిల్లి అభివృద్ధి పనులకు రామ్మోహన్ శ్రీకారం**



శ్రీకాకుళం: జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# పేద ముస్లిం కుటుంబానికి లోకేశ్ హామీ



గుంటూరు: గతేడాది పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ముస్లీం మైనార్టీ సోదరుడికి ఇచ్చిన హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలో ఉండే షేక్ షహెన్నా ఇంటిని మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేశ్ ఇఫ్తార్ విందు స్వీకరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్నా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మంత్రి లోకేశ్‌ను కోరారు. షహెన్నా కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన గృహం నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఏడాది తిరగకముందే నూతన ఇంటిని నిర్మించి షేక్ షహెన్నా కుటుంబసభ్యులకు అప్పగించారు.

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?



**నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం**

**కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం**

**సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం**

ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్ ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

2లో..



# మరింత దిగిన బంగారం ధరలు

24 క్యారెట్ పై 2,940 రూపాయలు తగ్గుదల

2లో..

# దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా



**ఇరాన్ అణు కేంద్రంపై వైమానిక దాడులు**

**నష్టం లేదని తెలిపిన ఇరాన్**

**అంతర్జాతీయ ఉల్లంఘనేనని ఆరోపణ**

2లో..



# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

**వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగాలు తగ్గాయని ప్రభుత్వం ఒక్క వారంలోనే రెండుసార్లు ఒప్పుకోవడం ఆందోళనకరమైన విషయామని అన్నారు. 2023లో హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో 9.46లక్షల ఉద్యోగాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ 2026 నాటికి అవి 9.39 లక్షలకు తగ్గాయని ప్రభుత్వం ఒప్పకుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మొదట మార్చి 16న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా వెల్లడించారని చెప్పారు.

2లో..

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

**భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు**

**రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం**

**సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు**

రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు.



2లో..



# గ్యాస్ కొరత నివారణకు కేంద్రం చర్యలు

**20శాతం అదనపు కమర్షియల్ గ్యాస్ సరఫరా**

న్యూఢిల్లీ: వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టిన కేంద్రం.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీలో అదనంగా 20శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. తాజా చర్యతో సంక్షోభ కాలానికి ముందున్న కేటాయింపుల్లో 50శాతానికి చేరినట్లయ్యిందని పేర్కొంది. అయితే, వీటిలో హోటళ్లు, రెస్టరంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీల్లో ఆహారం అందించే కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టరైన వాణిజ్య సంస్థలతోపాటు పీఎన్‌జీ (పైపు ద్వారా గ్యాస్ పంపిణీ) కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికే ఈ అదనపు కేటాయింపు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. మార్చి 23 నుంచి నుంచి ఈ అదనపు కేటాయింపులు సరఫరా చేస్తామని తెలిపింది. దీంతోపాటు వలస కూలీలకు ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు అందజేయాలని సూచించింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియంశాఖ కార్యదర్శి లేఖ రాశారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

# మరింత దిగిన బంగారం ధరలు

**24 క్యారెట్ పై 2,940 రూపాయలు తగ్గుదల**



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా భారత దేశంలో బంగారం ధరలు రోజురోజుకు భారీగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. మార్చ్ 20న హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,910 రూపాయలు.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,36,550 రూపాయలు ఉండింది. అయితే శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ బంగారంపై 2,940 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 2,750 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,970 రూపాయల దగ్గర.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,33,800 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

బంగారం మాదిరిగానే వెండి ధరలు కూడా భారీగా పతనం అయ్యాయి. నిన్న కిలో వెండి 2,60,000 రూపాయల దగ్గర.. 100 గ్రాముల వెండి 26,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు కిలోపై 10 వేల రూపాయలు.. 100 గ్రాములపై వెయ్యి రూపాయలు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి 2,50,000 రూపాయల దగ్గర, 100 గ్రాముల వెండి 25 వేల రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా



**టెహ్రాన్:** దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడినట్టు స్థానిక మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత నతాంజ్ అణు క్షేత్రంపై దాడులు చేయడం ఇది రెండోసారి. నతాంజ్ అణు క్షేత్రంపై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడ్డాయని, అయితే రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యా లేదని తెలిపింది నతాంజ్ క్షేత్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే నతాంజ్ అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే .తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. నెతన్యాహు ప్రకటించిన కొద్ది గంటల్లోనే నతాంజ్ అణు కేంద్రంపై దాడులు జరగడం గమనార్హం. నతాంజ్ అణు కేంద్రం టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది.

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?



సిద్దిపేట: సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి వస్తున్నావా?' అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారని హరీశ్‌రావు తెలిపారు. క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ఉంటే.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో నిన్నటిదాకా రైతులు బయట దళారులకు రూ. 1600-1700లకే అమ్ముకుని తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందే ఈ కేంద్రాలను ప్రారంభించి ఉంటే రైతులందరికీ మేలు జరిగేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 20 నుంచి 25 శాతం మొక్కజొన్న దళారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని చెప్పారు. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారని.. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉందని.. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట.. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుందని అన్నారు. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే
ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోందని తెలిపారు. 2005వ సంవత్సరంలో కరువు వచ్చిన పరిస్థితులు నాకు ఇంకా బాగా గుర్తున్నాయన్నారు. తాగడానికి నీళ్లు లేక, పశువులకు గడ్డి లేక అల్లాడిపోయామని పేర్కొన్నారు. పశువులను బతికించుకోవడానికి చిన్నకోడూరు, రాజగోపాల్‌పేట, నంగునూరులో పశుగ్రాస కేంద్రాలు పెట్టి ఆంధ్రా నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి తెచ్చి రైతులకు సప్లై చేశామని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చాక సిద్దిపేట దరిదాపుల్లో కరువు అనే మాటే లేదని తెలిపారు. వానలు పడినా, పడకపోయినా కాలంతో సంబంధం లేకుండా రైతులు రెండు పంటలు పండిస్తూ బంగారం లాంటి దిగుబడులు సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరువుతో అల్లాడిన మన ప్రాంతానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వరంలా మారిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రాజెక్టు మన ప్రాంత రూపురేఖలను మార్చేసి, వ్యవసాయానికి కొత్త దిశానిర్దేశర చేసిందని పేర్కొన్నారు. రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధరను పూర్తిస్థాయిలో పొందాలని సూచించారు

# పశు పోషకులకు ఊరట

అమరావతి:పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల


తిరుమల కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడ బోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు



హైదరాబాద్: ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన్గ ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో
వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

**శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం**

తిరుమల సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారం వద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాన్ష్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ.44 లక్షల విరాళం అందించారు. వెంగమాంబ సత్రం నుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి.. శ్రీవారి
దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్ఠతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు.

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

**పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి**

**పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత**

**భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి**

జగిత్యాల: పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

సిద్దిపేట: సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ : ఎఫ్ ఎఫ్ ఐ ఆళ్లగడ్డ మండలం కమిటి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ఆళ్లగడ్డ ఈద్ గా దగ్గర ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణి చేశారని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా నుండి ఉపవాస దీక్షలు పాటిస్తూ ఎంతో నియమం, దయ, పేదల పట్ల బాధ్యత గా సమానత్వం, సోదరాభావం నెల రోజులపాటు ఉపవాస దీక్షలులో ఉన్నా ముస్లిం సోదరులకు ఎస్ ఎఫ్ ఐ ఆళ్లగడ్డ మండల కమిటీ రంజాన్ శు భాకాంక్షలు తెలుపుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు విగ్నేష్, మహేష్, అమీర్, గఫూర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ

**ఉదయం న్యూస్ వనపర్తి**



బిలిముస్లిం సహోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని గోపాల్పేట రోడ్ లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారుఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారురంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకుంటారని రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో నిష్టగా ముస్లిం సోదరులు మాసము మొత్తం ప్రార్ధనలు చేసుకుని రంజాన్ పండుగ రోజున ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి కుల మతాలకతీతంగా ఈ పండగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జూఏషె సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భీమన్నను దర్శించుకున్న మల్టీ జోన్1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి విచ్చేసిన ఐజీపీ కి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఈవ ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారులతో మాట్లాడుతూ, దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ మరియు సిరిసిల్ల డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి శుభాకాంక్షలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**




మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు రంజాన్ పండుగ సందర్భంగా ఈరోజు వారి స్వగృహంలో మతపెద్దలు,ముస్లిం సోదరులను కలసి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా ఈద్గా దగ్గర బి.ఆర్.ఎస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని ఆత్మీయ పలకరింపుతో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,గంధం.పరంజ్యోతి,మురళీ సాగర్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి ,సునీల్ వాల్మీకి,నీలస్వామి,వెంకటేష్ ,చిట్యాల.రాము,మంద.రాము మరియు మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటిలక్ష్మి నారాయణరెడ్డి రంజాన్శ్రీ శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్ పోరుమామిళ్ల**




పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ఎంతో నిష్టగా మానవాళి కోసం ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులందరికీ వ్యక్తిగతంగా మరియు వైఎస్ఆర్ సీపీ పార్టీ తరఫున వైఎస్ఆర్సిపి ప్రచార విభాగంసంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి ప్రతీక. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ఉండి ఎంతో పవిత్రంగా ప్రజలకు దేశానికి మంచి జరగాలని కోరుకున్నారని ఆయన తెలిపారు అలాగే రంజాన్ పండుగ రోజున మానవాళి మంచి కోసం ఈద్గాలలో ప్రార్ధన నిర్వహించి అందరూ పాల్గొని సంతోషంగా పండుగను నిర్వహించుకున్నారని ఆయన తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు చాపాటి సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఎల్ఎన్జీ సరఫరాకు భారీ దెబ్బ?

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఖతార్ గ్యాస్ కేంద్రంపై ఇరాన్ దాడి ఎఫెక్ట్

భారత్‌కు ఎనర్జీ షాక్,

దోహా ఇరాన్ క్షిపణి దాడులతో ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ కేంద్రాల్లో ఒకటైన రాస్ లఫాన్ ఇండిస్టియల్ సిటీ తీవ్రంగా దెబ్బతింది. దీంతో ప్రపంచ ఎల్ఎన్జీ సరఫరా సంక్షోభం మరింత తీవ్రమై, భారత్ వంటి దిగుమతి చేసుకునే దేశాలకు పెద్ద ఎనర్జీ షాక్ తగిలే పరిస్థితి ఏర్పడింది అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

వివరాల్లోకెళ్తే: ఇరాన్ ఇటీవల చేసిన దాడుల్లో ఖతార్‌కు చెందిన ముఖ్య గ్యాస్ ఉత్పత్తి కేంద్రాలు లక్ష్యంగా మారాయి. ఈ దాడులతో ఖతార్ ఎల్ఎన్జీ ఎగుమతి సామర్థ్యంలో సుమారు 17 శాతం తగ్గుదల ఏర్పడింది. ఇది ఏడాదికి దాదాపు 20 బిలియన్ డాలర్ల నష్టం కలిగించే అవకాశం ఉందని ఖతార్ ఎనర్జీ మంత్రి చెప్పారు.

ఈ దాడుల్లో రెండు ప్రధాన ఎల్ఎన్జీ యూనిట్లు, ఒక గ్యాస్-టు-లిక్విడ్స్ ఫెసిలిటీ దెబ్బతిన్నాయి. వీటిని పునర్నిర్మించడానికి మూడు నుంచి ఐదేండ్లు పట్టొచ్చు. మొత్తం నష్టం సుమారు 26 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని అంచనా.. ప్రపంచంలో ఎల్ఎన్జీ సరఫరాలో కీలక పాత్ర పోషించే రాస్ లఫాన్ కేంద్రం సాధారణంగా ప్రపంచ సరఫరాలో దాదాపు 20 శాతం వాటా కలిగి ఉంటుంది. కాబట్టి ఈ కేంద్రం దెబ్బతినడం గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌పై తీవ్రమైన ప్రభావం చూపుతోందని విశ్లేషకులు వివరిస్తున్నారు.భారత్‌పై ప్రభావం:భారత్ తన ఎల్ఎన్జీ అవసరాల్లో సుమారు 40 శాతాన్ని ఖతార్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి ఈ దాడి భారత్‌కు నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. దీంతో గ్యాస్ ధరలు, విద్యుత్ ఉత్పత్తి ఖర్చులు పెరగవచ్చునని, ఎరువుల తయారీపై ప్రభావం పడుతుందనీ, ఎల్పీజీ సరఫరాలో అంతరాయం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక ఖతార్ ఇప్పటికే ఇటలీ, బెల్జియం, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలకు ఎల్ఎన్జీ సరఫరా ఒప్పందాలను తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ దేశాలు ప్రత్యామ్నాయ సరఫరాల కోసం ప్రయత్నించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు చెప్తున్నారు అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# వైయస్ విజయమ్మ పత్రికలకు ప్రకటన విడుదల చేయడం జగన్ ను దెబ్బతీసేందుకే...

**వైయస్ జగన్ ను జైలుకు పంపేందుకు వెనుకాడని షర్మిలమ్మ, సునీతమ్మ లు చెల్లెలు పదానికే కళంకం.**

**విమలమ్మకు వాటా ఇవ్వని మీరు... షర్మిలమ్మకు వాటా అడగడం ఏమిటి విజయమ్మ తల్లీ.**

**వైయస్ అవినాష్ పై బీటెక్ వ్యాఖ్యలు సిగ్గుచేటు.**

**కూటమి పద్మవ్యూహంలో ఇరుక్కోవడానికి జగన్ అభిమన్యుడు కాదు అర్జునుడు.**

**తీవ్ర స్థాయిలో విలుచుకుపడ్డ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి.**



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

వైయస్ జగన్ తల్లిగా, జగన్ తో మాట్లాడే చనువు, బాధ్యత ఉన్నప్పటికీ మాట్లాడకుండా వైయస్ విజయమ్మ కుమారుడి ని దెబ్బతీసేందుకు ... కుమార్తె షర్మిలమ్మ ను రక్షించడంలో భాగంగా రాష్ట్ర ప్రజలను నమ్మించేందుకు విజయమ్మ స్టేట్ మెంట్ కు నోటరీ చేయించి విడుదల చేయడం తల్లిగా మీకు ఇది తగునా? ఇది జగన్ ను దెబ్బ తీసే కుట్ర కాదా ? అని వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తపరిచారు. కడప నగరంలోని వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం రెడ్యశీ విలేకరులతో మాట్లాడుతూ కోట్లాదిమంది మాలాంటి అభిమానులు అభిమానించే, ఆరాధించే మా అందరి అభిమాన నేత వైయస్ జగన్ ను శత్రువు కంటే మిన్నగా విమర్శించడం ఏమిటని? ఆయన నిలదీశారు.సరస్వతి పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని షేర్లు అటాచ్మెంట్ లో ఉంది కాబట్టి షేర్ల బదలాయింపు జరగదని తెలిసీ షర్మిలమ్మ చట్ట విరుద్ధంగా, మోసపూరితంగా ఆ షేర్లను బదిలీ చేయించుకున్నారన్నారు. అలా చేస్తే వైయస్ జగన్ బెయిల్ రద్దయి జగన్ జైలుకు పోవాలనే దుష్ట బుద్ధితో చంద్రబాబుతో కుమ్మక్కై షర్మిలమ్మ ఇలా ప్రవర్తించారని ఇలాంటి చెల్లెలు చెల్లెలు పదానికే కళంకం కాదా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వైయస్ జగన్, వైయస్ భారతమ్మలను వివేకా కేసులో ముద్దాయిలుగా చేర్చాలని కుట్రపన్ని కూటమినేతలతో లాలూచీపడి సుప్రీంకోర్టులో సునీతమ్మ కేసు వేసిందని ఇలాంటి చెల్లెలు చెల్లెలు పదానికే కళంకం కాదా? అని ఆయన నిలదీశారు . చరిత్రలో షర్మిలమ్మ, సునీతమ్మ లాంటి చెల్లెలు పగవానికి కూడా ఉండకూడదని తెలుగింటి ఆడపడుచులంతా ముక్తకంఠంతో భావిస్తున్నారని,అన్న క్షేమాన్ని కోరాల్సిన చెల్లెళ్ళు అన్న పతనాన్ని కోరడం అందునా చంద్రబాబు డైరెక్షన్లో నడవడం పై ఆయన మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి డా॥వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉన్న ఏకైక చెల్లెలు విమలమ్మకు మీరు వాటా పంచి ఇచ్చారా? మీరు ఆడపడుచు విమలమ్మకు వాటా పంచనప్పుడు షర్మిలమ్మకు వాటా ను జగన్ తో ఎలా అడుగుతారు?విజయమ్మ తల్లీ దీనిపై రాష్ట్ర ప్రజలకు జవాబు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ పై పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన నిశితంగా విమర్శించారు. వివేక హత్య జరిగిన విషయం వివేక బావమరిది నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి చెప్పే వరకు వైయస్ అవినాష్ కు తెలియనే తెలియదు అన్నారు.వివేక హత్యపై వైయస్ అవినాష్ పైనే చెప్పాలని సునీతమ్మ, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి లు వివేకా పిఏ మూలి వెంకట కృష్ణారెడ్డి పై ఎందుకు ఒత్తిడి చేశారు?అవినాష్ ను ముద్దాయిని చేయకపోతే మీరు జైలుకు వెళతారని మూలి వెంకటకృష్ణారెడ్డి వద్ద నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో సునీతమ్మ ఎందుకు చెప్పారన్నారు.అలాగే... వివేక హత్య వద్ద ఉన్న లెటర్ ను పక్కన పెట్టమని మూలి కృష్ణారెడ్డి పై నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎందుకు ఒత్తిడి చేశానన్నారు. పై విషయాలపై దమ్ముంటే బీటెక్ రవి సమాధానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. వైఎస్ జగన్ పై కూటమి ప్రభుత్వంతోపాటు దానికి బద్ధ వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీ , సునీతమ్మ,షర్మిలమ్మ,విజయమ్మ అందరూ మూకుమ్మడిగా వారి స్వార్థం కోసం కుట్రపనినా ఆ పద్మవ్యూహంలో ఇరుక్కోవడానికి జగన్ అభిమన్యుడు కాదని అందరినీ ఎదిరించే సత్తా గల అర్జునుడని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా చివరకు నిజం నిలకడ మీద తెలుస్తుందని,తద్వారా జగన్ ను విజయం వరించి తీరుతుందని దీనికి ఎదురేలేదని రెడ్యశీ విశధీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కమలాపురం,చెన్నూరు మండల అధ్యక్షులు సుధ ఉత్తమ రెడ్డి, జి ఎన్ భాస్కర్ రెడ్డి,చెన్నూరు మండల పరిషత్ అధ్యక్షుడు వైఎస్ఆర్సీపీ మండల నేత చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సీపీ నేత మున్నెల్లి వెంకట సుబ్బయ్య (చిన్న) లు పాల్గొన్నారు

## ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది

**ఉదయం న్యూస్ వనపర్తి**



మా కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలుఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారుశనివారం వనపర్తి పట్టణం 15వ వార్డు కు చెందిన దీపిక ఉపేందర్ మరియువనపర్తి పట్టణం 21వ వార్డు మేఘ్యా తాండకు చెందిన దన్ సింగ్, చిట్టెమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీతూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారుఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆయా కుటుంబ

సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారువనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారుఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు

## జాబ్ క్యాలెండర్ కాదు - మాయ క్యాలెండర్:- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినది జాబ్ క్యాలెండర్ కాదని యువతను మోసగించే మాయ క్యాలెండర్ అని ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ......... యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రతి జనవరి కి జాబ్ క్యాలెండర్ ప్రకటించి లక్షల ఉద్యోగాలు యువతకు ఇస్తామని నమ్మబలికి రెండు సంవత్సరాలుగా మోసం చేశారని అన్నారు. రాష్ట్ర యువతను ఊరించి ఊరించి ఉగాది పండుగకు పదివేల ఉద్యోగాలు మాత్రమే భర్తి చేస్తామని అది కూడా సంవత్సర కాలం అంతా చేయడం అంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిరుద్యోగ భృతి వంటి కీలక అంశాలను విస్మరించడం వల్ల యువతలో ప్రభుత్వంపై నమ్మకం సడలిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ అంశంపై స్పష్టమైన వైఖరీ అవలించకపోవడం, తీరా 10,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని ఒక మాయ క్యాలెండర్ ప్రభుత్వం విడుదల చేయడంతో యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు మెగా జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తుంటే వారి ఆశలను నీరుగారిచే విధంగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉన్నదని అన్నారు. రాష్ట్ర యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నో ఆకాంక్షలతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలిందన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు యువత సిద్దంమని,

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, ఇక రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇది ముమ్మాటికి భావితరాలను వెనెక్కి నెట్టుతున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. నిరుద్యోగ సంఖ్య రోజురోజుకు పెరిగి బారమైతున్న సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నించారు. సరైన సమయంలో ఉద్యోగాలు ఇవ్వని కారణంగానే రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య అధిక సంఖ్యలో పెరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగం పైన చిన్న చూపు చూస్తోందన్నారు. విద్యాలయాలలో కనీస సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాకుండా నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల ఆదాయల క్షీణత వంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా ఇంతకు ముందు ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ కూడా ఉన్నదని విమర్శించారు. యువతను నిర్లక్ష్యం చేస్తూ దేశ భవిష్యత్తును నిర్మించలేరన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు యువత నిరుద్యోగభృతి, విద్య హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని , రానున్న రోజుల్లో యువత హక్కుల కోసం ఏఐవైఎఫ్ పోరాటానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రామకృష్ణ, మునిరత్నం పాల్గొన్నారు .

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అసెంబ్లీలో బీఆర్ఎస్ ఒత్తిడితోనే దిగివచ్చి మొక్కజొన్న కేంద్రాలు తెరిచిన కాంగ్రెస్ సర్కార్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

హరీష్ రావు మాట్లాడుతూ మద్దతు ధర రూ.2400 ఉంటే దళారులకు రూ.1600లకే అమ్ముకుని నష్టపోయిన రైతులు.కొనుగోలు కేంద్రాలు తెరవడంలో ఆలస్యం వల్లే దళారుల పాలైన 25% మొక్కజొన్న పంట.కాళేశ్వరం జలాలతో సిద్దిపేటలో 8 వేల నుంచి 80 వేల ఎకరాలకు పెరిగిన పంట సాగు.

2005 కరువులో ఆంధ్రా నుంచి 40 లక్షల టన్నుల గడ్డి తెచ్చి పశువులను బతికించుకున్న రోజులు గుర్తున్నాయి. నాడు పశుగ్రాస కేంద్రాలు పెట్టిన ప్రాంతంలో,నేడు కాళేశ్వరంతో పండుతున్న రెండు పంటలు.

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు.లి మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మొన్న అసెంబ్లీలో మేము గట్టిగా చేసిన ఒత్తిడితో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది.

మా పోరాటం ఫలితంగానే రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు



కేంద్రాలు ప్రారంభమయ్యాయి.రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు.

క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ఉంటే, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతులు బయట దళారులకు రూ. 1600-1700లకే అమ్ముకుని తీవ్రంగా నష్టపోయారు.ప్రభుత్వం ముందే ఈ కేంద్రాలను ప్రారంభించి ఉంటే రైతులందరికీ మేలు జరిగేది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 20 నుంచి 25 శాతం మొక్కజొన్న దళారుల చేతుల్లోకి వెళ్లిపోయింది.

ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలి.

మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారు. దానికి కూడా కొనుగోలు కేంద్రం ప్రారంభించాం.

సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉంది. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలి.

సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుంది.

పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరం. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిస్తున్నా.

ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే.

ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోంది.

# గ్యాస్ గోడౌన్ తనిఖీ చేసిన బద్వేలు ఆర్టీవో చంద్రమోహన్

బద్వేలు ఉదయం ప్రతినిధి



డివిజనల్ అధికారి, బద్వేల్ చంద్రమోహన్ శనివారం గోపవరం మండలం గోపవరం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్, శివశంకర్ పాల్గొన్నారు.

# శాంతి, ఐక్యత, ఆప్యాయత ప్రతీకగా రంజాన్ సంబరాలు బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో"

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ లోని బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో ఈ ఏడాది రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, బుట్టా ఫౌండేషన్ నేతృత్వంలోని వ్యక్తులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం మాత్రమే కాకుండా, మిఠాయిలు, ప్రత్యేక విందులు మరియు ఉత్సాహభరిత కార్యకలాపాలతో రంజాన్ ఉత్సవాలను మరింత ప్రత్యేకంగా జరుపుకున్నారు.ఈ సందర్భంలో బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివనీలకంఠ గారుమాట్లాడుతూ, రంజాన్ పండుగ మతసామరస్యానికి, స్నేహభావానికి, కుటుంబ ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. "రంజాన్ మాసం మనకు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని అందిస్తుంది. ఉపవాస దీక్ష ద్వారా మనం ధర్మబద్ధంగా, త్యాగమూర్తులుగా, ఇతరులకు సహాయం చేసే మనసుతో జీవించాలి. పరస్పర సహనం, ప్రేమ, ఆప్యాయత భావనలతో ఈ పండుగను జరుపుకుంటే సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడుతుంది." రంజాన్ ద్వారా ఉపవాస దీక్ష, ప్రార్థన, దానం మరియు సమాజ సేవా భావన పెంపొందించుకోవడం వల్ల మానవత్వం, ప్రేమ, సమాజ బాధ్యతా భావనలో విశేష ప్రభావం ఉంటుందని ఆయన వివరించారు. ప్రజలను ఆధ్యాత్మికంగా ఎదగడానికి, దైవ ప్రవక్త సూచించిన మార్గంలో నడవడానికి ప్రేరేపించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారికి సంప్రదాయ పద్ధతిలో సన్మానిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు, యువత, వృద్ధులు సహా ప్రతి వర్గం ఉత్సాహంగా పాల్గొని పండుగ సందడిని మరింత రంగా చేర్చారు. సమాజంలోని ప్రతి మత సభ్యుడు మతసామరస్యానికి, స్నేహభావానికి మరియు ఐక్యతకు ప్రతీకగా మారాలి అని ఆయన ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఈ విధంగా మన దేశంలో శాంతి, సౌభాగ్య, సామాజిక సౌహార్దం స్థిరంగా నిలవడానికి ప్రతి వ్యక్తి తమ బాధ్యతను నిర్వర్తించాలి అని ప్రోత్సహించారు. ఈ రంజాన్ ఉత్సవం, ఉపవాస దీక్ష, ప్రార్థన మరియు సామాజిక

కార్యక్రమాల ద్వారా మానవతా విలువలు, మతసామరస్యాన్ని, ప్రేమ, ఐక్యత మరియు ఆప్యాయత భావాలు పెంపొందించడం ముఖ్యమని కార్యక్రమంలో హాజరైన వారు అభిప్రాయపడ్డారు.బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో డి. నజీర్ అహమ్మద్ గారు విందు నిర్వహణలో విశేష భూమిక పోషించారు, ప్రతి ఒక్కరి కోసం సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించారు.

# బద్వేలు మాజీ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి పై విమర్శలు దాడి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు మాజీ మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి పై విమర్శల దాడి మొదలైంది తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఇప్పుడు ఆ పార్టీకి చెందిన చెందిన మహిళా నాయకురాలు జ్యోతి రెడ్డి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బొజ్జ ఆదిలక్ష్మి ఆరోపణల దాడి చేస్తున్నారు బద్వేలు మండలం మాజీ మండల అధ్యక్షుడు మండల అధ్యక్ష ప్రతాప్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కడప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ ఆదిలక్ష్మి ఖండించారు.చిన్నకేశంపల్లె సొసైటీ చిన్నపోలిరెడ్డి అరెస్ట్ విషయంపై ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పోలిరెడ్డి "అమ్మ--కొడుకు", "రెడ్ బుక్ రాజ్యాంగం", "అక్రమ కేసులు" అంటూ విమర్శలు చేసినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు?నాలుగు రోజులుగా టిడిపి తరఫున ఎవరూ ఖండించని పరిస్థితిలో, మాజీ జడ్పిటిసి బీరం శిరీష రెడ్డి స్పందించి ఖండిస్తే, ఆమెపై మీరు ప్రతివిమర్శలు చేయడం సమంజసమా?నేను విజయమ్మతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో కష్టపడి పనిచేస్తున్నాను. వైసిపి వారు విమర్శలు చేసినప్పుడు ఇంతకాలం కనిపించని మీరు, ఇప్పుడు అకస్మాత్తుగా టిడిపి వారి పైన విమర్శలు చేయడం సమంజసమా...బీరం జయరామిరెడ్డి కి పంచాయతీ స్థాయి నుంచి కేంద్ర పార్టీ కార్యాలయం వరకు మంచి పరిచయాలు



ఉన్నాయి. పార్టీ అభివృద్ధి కోసం ఆయన కేంద్ర కార్యాలయానికి వెళ్తుంటారు. మీకు కూడా అలాంటి పరిచయాలు ఉంటే, మీరు కూడా వెళ్లి మీ స్థానం ఏర్పరచుకోవచ్చు.మీరు "మాజీ మండల అధ్యక్షుడు అనే హోదాను పెట్టుకుంటున్నారు కదా... ఆ పదవి ఎవరి వల్ల వచ్చిందో గుర్తు చేసుకోవడం మంచిది.మీ మండల అధ్యక్షుడు పదవీకాలం పూర్తికాకముందే, వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ పార్టీని వదిలేసి మీరు తెలంగాణకు వెళ్లలేదా?మాజీ జడ్పిటిసి బీరం శిరీష రెడ్డి వైసిపి నాయకులను విమర్శిస్తే, మీరు వైసీపీ వారితో కలిసి టిడిపి వారి పైన విమర్శలు చేస్తున్నారా?మీరు నిజమైన టిడిపి నాయకుడు అయితే, విజయమ్మ రితీష్ రెడ్డి పై విమర్శలు జరిగినప్పుడు మీరు ఎందుకు స్పందించలేదు?మీ లాంటి వారిని విజయమ్మ నమ్మడం వల్లే, వైసిపి విమర్శలకు టిడిపి నుంచి ఖండించే వారు లేకుండా పోయారు.టిడిపి పార్టీ కోసం ఈ విషయం పైన జ్యోతిరెడ్డి స్పందించినందుకు మేము పార్టీ కార్యకర్తలుగా గర్వ పడుతున్నాము.

# ముస్లిం సోదరి సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని ఆల్ హదీస్ ఈద్గా మరియు కమిటీ రోడ్‌లో ఉన్న ఈద్గా వద్ద పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు.శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులందరికీ అత్యంత పవిత్రమైన మాసమని, ఈ నెలలో ఉపవాస దీక్షలు పాటిస్తూ శాంతి, సహనం, సేవా భావాన్ని ప్రపంచానికి తెలియజేస్తారని తెలిపారు.మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని అన్నారు.ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో ఉండాలని, వారి కుటుంబాలలో శాంతి, ఐశ్వర్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్,కర్నూలు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, సోషల్ మీడియా



కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాంద్ బాషా, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్, పాల శ్రీనివాసరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు శివ ప్రసాద్, జిల్లా చేనేత హస్తకళల అధ్యక్షులు చేనేత మల్లి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,15 వ వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి కర్రే రాముడు, పట్టణ జనరల్ సెక్రెటరీ జేరుబండి రఘువీర్,మండలం సెక్రటరీ తిమ్మాపురం బజారి, తిమ్మాపురం వీరాంజి, ముస్లిం సోదరులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని ఈద్గా మరియు ఈద్గా జామియా మసీద్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ప్రార్థనల్లో పాల్గొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి తరఫున కూడా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ పరస్పర సౌభ్రాతృత్వం, శాంతి, దయా గుణాలు మరియు సేవాభావాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జీలు, టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, స్థానిక కూటమి పార్టీ నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు అల్లా మార్గ దర్శకం కావాలి



కౌతాళం ఉదయం న్యూస్ ::

ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు అల్లాహ్ మార్గదర్శకం కావాలని భక్తి భావంతో నడవాలని ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చేయాలనీ రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ ఆకలి బాధలను తెలియ జేస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండాలని మౌలి సాహెబ్ సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. వారుద

మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు జగాత్. ఫిత్ర దాన ధర్మాలు చేస్తే పదింతాలు అల్లా ప్రార్థిస్తారని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు అల్లా మార్గంలో నడుస్తూ ఉపవాస దీక్ష చేస్తూ భగవంతుని వేడుకోవాలని తమ కష్టాలను దూరం చేస్తూ సుఖసంతోషాలు ఇవ్వాలని ప్రార్థించాలని కోరారు. ప్రత్యేక ఫాతిహాలు అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. టీడీపీ నాయకులు చెన్న బసప్ప,ఉలిగయ్య. సురేష్ నాయుడు వెంకటపతి రాజు. చౌదరి బసవ. వీరేష్ రాజానందు వైసీపీ నాయకులు ప్రహ్లాద చారి, గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కుంటానుహాల్. బాధినేహాల్, సులేకేరి, రౌడూర్ గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు టి.జీ వెంకటేష్‌ను కలిసిన బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి

**కర్నూలులోని టీ.జీ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నవీన్ రెడ్డి.**

తుగ్గలి:ఉదయం న్యూస్:





మాజీ రాజ్యసభ సభ్యులు కర్నూలు జిల్లా బిజెపి సీనియర్ నాయకులు టీ.జీ వెంకటేష్ ను పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం రోజున కర్నూలులోని ఆయన నివాసం నందు పూల బొకేను అందజేసి శాలువాను కప్పి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం టీజీ వెంకటేష్ కూడా పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు నవీన్ రెడ్డిను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేంద్ర మాజీమంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో బిజెపిను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.రాజకీయాలలోకి యువత రావడం చాలా సంతోషకరమని,యువత ద్వారానే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలియజేశారు.యువత ముందుచూపుతో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలియజేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ బీజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా అహర్నిశలు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గం నందు బిజెపి పార్టీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డికు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి,అనిల్ రెడ్డి,మాధవరెడ్డి, మహేందర్,భరత్ రెడ్డి,నాగేంద్ర గౌడ్,బెస్త రమేష్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం కోసం అల్లాతో దువా చేశారు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నేడు రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ టౌన్ లోని కడప రోడ్డు వైపు లింగం దిన వైపు ఉన్న ఈద్గాలో ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఆధ్వర్యంలో పాత మసీదు నుండి ఎనిమిది గంటల 30 నిమిషాలకు అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ సామూహికంగా కాలినడకన ఈద్గాకు వెళ్లారు ఈద్గాలో దాదాపు 4000 మంది ముస్లిం సోదరులు సామూహికంగా తొమ్మిది గంటల పది నిమిషాలకు నమాజ్ చేయడం జరిగింది తర్వాత కొత్త మసీదు ఇమామ్ నయుముల్లా ఖుద్బా చదివారు అనంతరం మత పెద్ద, పాత మసీదు

ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ సామూహికంగా ప్రపంచ శాంతి కోసం, సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, దేశం కోసం అల్లాతో దువా చేశారు ఈ సందర్భంగా వారు పండగ సందేశాన్నిస్తూ సర్వజనులు సంస్కారవంతమైన మార్గంలో ఆధ్యాత్మిక మార్గంలో సేవా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, తరావి నమాజ్, దానధర్మాలు, ఖురాన్ చదవడం మొదలగు చేసుకున్నటువంటి పుణ్యాలకు ప్రతిఫలం అల్లా ఇచ్చే రోజు రంజాన్ పండగ దినం అన్నారు అయితే బంధుత్వాలను తెగదింపులు చేసుకున్న అమ్మ నాన్నను దూరం చేసుకున్న వాళ్లు కుళ్ళు కుతంత్రాలు పెట్టుకున్న వాళ్ల ప్రార్థనలను అల్లా అంగీకరించడు కాబట్టి ఈ దినం నమాజ్ కంటే ముందు అందరి బంధువులతో స్నేహితులతో ఇరుగుపొరుగుతో కలిసిమెలిసి క్షమాపణ చేసుకొని తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే ఈ రంజాన్ పండుగ యొక్క స్ఫూర్తి అన్నారు దువా తర్వాత సోదరులంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు చివరిలో ఆళ్లగడ్డ పట్టణం సీఐ గారు ఎం యుగంధర్ గారు ఎస్సై గారు బి సి పకీరప్ప గారు ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన సమయంలో వారికి శాలువలు తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పేట

**డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం. ప్రతినిధి**



ముస్లిం మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని డిసిసి బ్యాంక్ చైర్మన్ రెడ్డి ప్రత్యేకంగా గుర్తుచేశారు. ముస్లిం మైనార్టీల సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతోందని ఆయన స్పష్టం చేశారు.మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక బృహత్తర కార్యక్రమాలను చేపట్టిందని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.ఇస్లాం మతంలో ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే 'హజ్ యాత్ర'కు వెళ్లే పేద ముస్లింలకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని గుర్తుచేశారు.ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా వారి కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.. సమాజంలో శాంతి, సోదరభావం వెల్లివిరియాలని కోరుకుంటూ, ఈ రంజాన్ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించిన మత పెద్దలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను శనివారం రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని గల తుగ్గలి,జొన్నగిరి, చెన్నంపల్లి,రాంపురం కొట్టాల, హుసేనాపురం తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.రంజాన్ పర్వదినాన ముస్లిం మత పెద్దలు ఖురాన్ యొక్క ప్రాముఖ్యతను, రంజాన్ పండుగ యొక్క విశిష్టతను గురించి వివరించారు.ముస్లిం సోదరులందరూ అల్లాహ్ చూపించిన మార్గాన్ని ఎంపిక చేసుకొని భక్తి భావంతో ప్రార్థించాలని ఆయన తెలియజేశారు.రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ అల్లాహ్ చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మత గురువులు తెలియజేశారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పలు గ్రామాలలో ముస్లిం సోదరులు మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# డొల్ల బడ్జెట్ ...గోల్ మాల్ బడ్జెట్.

**అంకెల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.3లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు.**

**ఉదయం న్యూస్ వనపర్తి**



మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపురితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను, హరిజన,గిరిజన,బడుగు బలహీన,మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్,దేవర్ల.నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి కోట వీధి శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో నందు శనివారం దేవునికి ప్రత్యేక పూజలు జలాభిషేకం పంచామృత అభిషేకం బిల్వార్చన ఆకు పూజ పూలమాలతో పెద్ద ఎత్తున అలంకారాలు చేసి దేవునికి నైవిద్యం అర్పించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు అలాగే అన్ని గ్రామంలో ప్రత్యేక శ్రీ ఆంజనేయ స్వామి పూజలు జరిగాయి.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( ఎస్.ఏ కాశి నాయన )**

రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ ఉపవాస దీక్షతో ఎంతో పవిత్రంగా ఈ నెలపాటు ప్రార్థనలు నిర్వహించి సమాజానికి మంచి జరగాలని కోరుకున్నారని ఆయన తెలిపారు. మతసామరసానికి సంబంధించిన రంజాన్ పండుగ రోజున ముస్లిం సోదరులందరూ ఈద్గాలలో ప్రార్థనలు నిర్వహించి ఎంతో ఆనందదాయకంగా సామరసపూర్వకంగా పండుగను జరుపుకున్నారని వాళ్ళందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రవీంద్రారెడ్డి మరియు మండల టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ కవులకు,కళాకారులకు తీరని "పరాభవం"

**ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2026 పరాభవనామ సంవత్సరం ఉగాది పురస్కారాలలో రాయలసీమ కవులకు కళాకారులకు తీరని పరాభవం ఎదురైందని ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాది ప్రకటించే హంస ఉగాది పురస్కారాలను ఈ ఏడాది వాటిని కళా రత్నగా మార్చారనీ, కళా రత్న పురస్కారానికి గానూ ఎంపిక చేసిన40 మందిలో 23 మంది కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన వారేనన్నారు మరి ముఖ్యంగా కేవలం గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల నుండే 12 మందిని ఎంపిక చేయడం కూటమి ప్రభుత్వం పక్షపాతాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

రాయలసీ నుండి ఏడుగురికి ఉత్తరాంధ్ర నుంచి ఏడుగురుని ఎంపిక చేయగా ప్రవాసాంధ్రులను ఆరు మందిని ఎంపిక చేశారన్నారు.

ఇక ఉగాది పురస్కారాలు ప్రకటించిన 124 మందిలో కోస్తాంధ్ర ప్రాంతం నుండి 90 మందిని, రాయలసీమ నుంచి 14 మందిని, ఉత్తరాంధ్ర నుండి 14 మందిని ప్రవాసాంధ్రులను నలుగురిని ఎంపిక చేశారన్నారు.

మరీ ముఖ్యంగా కడప జిల్లానుండి ఒక్కరంటే ఒక్కరు కూడా సాహిత్యకారుడుగానీ, కళాకారుడు గానీ లేరా? అని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాయలసీమ ప్రాంతానికి ప్రాజెక్టుల రూపంలోనూ పారిశ్రామిక రంగం లోనూ తీరని ద్రోహం చేస్తుందన్నారు. ఇది రాయలసీమ కవులు కళాకారుల పట్ల కూడా కొనసాగడం దారుణం అన్నారు. దీన్ని బట్టి రాయలసీమ ప్రాంతంలోని ఏ ఒక్క వర్గం పైనా ఏ ఒక్క ప్రాంతం పైనా కూటమి ప్రభుత్వానికి ప్రేమ లేదనే విషయం తేటతెల్లమౌతుందన్నారు

చంద్రబాబు నాయుడుకు కన్న నేల పైన కూడా మమకారం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోనే కాకుండా విభజన ఆంధ్ర ప్రదేశ్ లోనూ మిగిలిన అన్ని ప్రాంతాల కంటే కవులు కళాకారులు ఎక్కువమంది ఉన్నది సమాజానికి తమ వంతు పెద్ద ఎత్తున సేవ చేస్తున్నది రాయలసీమ నుండేనన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం అన్యాయం అన్నారు.

శ్రీకృష్ణదేవరాయల అష్ట దిగ్గజాలు మొదలుకొని నేటి వరకు రాయలసీమలో ఎంతో మంది కవులు కళాకారులు తమవంతు పాత్రను నిర్విరామంగా కొనసాగిస్తున్నారన్నారు.

రాయలసీమ ప్రాంతంలోని కవులకు కళాకారులకు చరిత్రకారులకు ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. దీనిని రాయలసీమ కవులు, కళాకారులు ఆలోచించాలన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**ముస్లిం మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి**

**: పేదల ఆకలి తీర్చడమే నిజమైన రంజాన్ పండుగ నైజం**

**: దేశ పురోభివృద్ధికి ప్రజలందరూ నడుం బిగించాలి**

**హోళగుంద ఉదయం న్యూస్**



మండలంలో శనివారం రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ముస్లిం సోదర, సోదరీలు, పిల్లలు ఘనంగా జరుపుకున్నారు. ఆహలే హదీస్ పెద్దమ్సీదు నుండి ఆలే హదీస్ జమాత్, ముస్లిం సోదరులు, చిన్నారులు, మహిళలు పురవీధుల్లోఅల్లాహు అక్బర్ ప్రార్థిస్తూ స్థానిక ఈద్గాకు చేరుకొని రంజాన్ నమాజును ఆచరించారు. అహలే సున్నతుల్ జమాత్, దూదేకుల సంఘం మసీదు వారు , తబ్లీ జమాత్ వారుఆయా మసీదుల నుండి అల్లాను ప్రార్థిస్తూ కొండపై ఉన్న ఈదగాలకు వెళ్లి రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక నమాజ్ చేశారు. ముస్లిం సోదర, సోదరీమణు, చిన్నారులు కొత్త దుస్తులు ధరించి, సువాసనమైనారు సుగంధ అత్తర్లను నమాజులు పాల్గొన్నారు. అహలె హదీస్ ఈద్గాలో జరిగిన ప్రార్థనలో మౌల్వి హబీబుల్లా జామయి ముస్లిం సోదరులు ఉద్దేశించి ఉపన్యాసిస్తూ యువతి, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అల్లా తెలిపిన రుజుమార్గం దైవ ప్రవక్త చెప్పిన ధర్మ సూక్తాలను పాటించి సమ సమాజం, నవ సమాజం, ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడానికి సహకరించాలని కోరారు. సోదరులు, సోదరీలు కేవలం నాలుగు గోడలకే పరిమితం కాకుండా ఇస్లాం బోధించిన తత్వ సిద్ధాంతాన్ని నమ్మి ఇస్లాం ప్రకారంగా విద్యలో అభివృద్ధి చెంది న్యాయవాదిగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇస్లాం మత బోధకులుగా రాణించాలని విజ్ఞప్తి చేశారు. యువతి యువకులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అలాంటి వృద్ధ తల్లిదండ్రులను వదిలి యువతీ యువకులు ఎక్కడో వెళ్ళిపోవడం వల్ల తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉందని ఆందోళన చెందారు. పేదవారి ఆకలిని తేచి కష్టసుఖాల్లో నిలిచేదే నిజమైన రంజాన్ పండుగని అన్నారు. ముస్లిం సోదరులు అన్ని వర్గాల ప్రజలకి దానధర్మాలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఉపదేశించారు. పొరుగింటి వారుతో ప్రేమానురాగాలతో ఉండాలని దేశ సమగ్రత, అభివృద్ధి కోసం అందరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఉపవాసం వల్ల ధార్మిక కార్యం తో పాటు ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉంటామని అన్నారు. ముస్లిం సోదరులు వితంతు మహిళలను, ఆ నాదులను, వృద్ధులను, రోగాల బారిన పడిన వారిని ఆదుకొని వారికి ధైర్యంగా ఉండాలంటూ నిలబడాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని బాలబాలికలకు చదివించాలని విజ్ఞప్తి చేశారు. ప్రార్థనలో మత పెద్దలు ముల్లా షబ్బీర్ సాబ్,కొలిమి వాహిద్, ముల్లావలి, ముల్లా అల్లా బకాష్, ఇర్ఫాన్, శాలి ఫక్రుద్దీన్ సాబ్, పింజారి సనావుల్లా,మౌల్ వీలు హబీబుల్లా జామయి, సమీయుల్లా జామయి, సైపుల్ల జామయి,జుబేర్ జామయి,అబ్దుల్ ఫాతిర్, అక్రమ్ జామయి,సుభాన్, కి ఫాయతుల్లా జామైయి,

ముస్లిం సోదరులు, సోదరిమణులు, చిన్నారులు భారీ సంఖ్యలో ప్రార్థనలో పాల్గొన్నారు. సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ గురజాల పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎస్ ఎస్ వి అంగడి యజమాని శాలి శిక్షావలి ముస్లిం సోదరుల కు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. శాలి మసీదుని రంగురంగుల విద్యుత్ దీపాలకు అలంకరించారు. ప్రపంచ శాంతి కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతన్నల పాడిపంట లు అధిక దిగుబడులు రావాలని అందరూ ఆరోగ్యంగా సుఖంగా ఉండాలంటూ ప్రజలు సుఖసంతోషాలతో హాబి భూలా దువా చేశారు. అలాగే గజ్జహల్లి ఎల్లార్తి సులువాయి చిన్న ఆట ముద్దటమాగి ఇంగదహాళ్ పెద్దగోని హాల్ కోయిల తోట యబ్బటం వంద వా గీలి లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధతో ఈద్గా ల కు వెళ్లి ప్రార్థనలు చేశారు.

# ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 20 :**



పిడుగురాళ్ల పట్టణం లోని యరపతినేని నగర్ లోని ఈద్ గా లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముస్లిం సోదరులతో కలిసి ఆనందోత్సవాలతో ఈదుల్ ఫితర్ నమాజ్ చదివి రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ నమాజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, అస్సలాముఅలైకుమ్ ఆప్ సబ్ కు బహుత్ బహుత్ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ "పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమనిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు తీసుకుని ఉపవాసాలు ఉండి ఉపవాస దీక్షలు ముగించి, ఈదుల్ ఫితర్ నమాజు చదువుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతినిండా పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ "అల్లాహ్" ని వేడుకుంటూ, నేను ముస్లిం కుటుంబంలో పుట్టకపోయినా ముస్లిం సోదర సోదరీమణులకు సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఆనందపడుతున్నాను అన్నారు. ఆ అల్లా దయవల్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాకు చెందిన శాసనసభ్యులకు ర్యాంకులు ఇస్తూ మొదటి ర్యాంకు నాకు వచ్చినందుకు, నియోజకవర్గంలో నాకు మద్దతు తెలుపుతున్న సామాజిక వర్గాల్లో ముస్లిం సోదరులు 70 శాతం నాకు మద్దతునిస్తున్నారని తెలపడం ఎంతో సంతోషం ఇచ్చిందని ముందు ముందు ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఆ అల్లా దయవలన ముందు ముందు 90 శాతం ముస్లిం సోదర సోదరీమణులు నాకు మద్దతు తెలపాలని అల్లాను వేడుకుంటున్నాను. గత పాలకులు ఈద్గాలో ముస్లిం సోదరులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి పార్టీల వంకతో ఇక్కడ ఎటువంటి ఏర్పాటు చేయకపోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు ఈద్గాలలో మనమే ఏర్పాట్లు చేశాం అని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు.

మీ అందరి ఆశీస్సులతో ముస్లింల చిరకాల కోరిక అయినటువంటి హజ్ యాత్రకు నేను కూడా పాలు పంచుకోవాలనే ఉద్దేశ్యంతో భారతదేశంలోని ఏ ఎమ్మెల్యే చేయనంతగా హజ్ కు వెళ్లే సోదర సోదరీమణులకు తలా రూ.లక్ష రూపాయలు ఇచ్చి సుమారు 50 మందిని మక్కా యాత్రకు పంపించి ఆ పుణ్యంలో పాలుపంచుకున్నాను అని అన్నారు.

# కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బందెల సుజాత

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోహెడ మండలం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి. ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్.

ఉపాధ్యక్షుడు గా
బానోతు లింగం నాయక్ బస్వాపూర్ గ్రామ సర్పంచ్,
బండారి లక్ష్మీ బాలరాజు కూరెళ్ళ సర్పంచ్,
ప్రధాన కార్యదర్శి పోలు శ్రీనివాస్ శ్రీరాములపల్లి సర్పంచ్,
కార్యదర్శి అట్ల శ్రీనివాస్ సముద్రాల సర్పంచ్,
గౌరవ అధ్యక్షులు బందేల సుజాత-బాలకిషన్ కోహెడ సర్పంచ్,
మండల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు.

నూతనంగా ఎన్నికైన మండల ఫోరం ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ నిర్మల జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి గ్రామాభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని కోరారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) కడప నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని శనివారం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి", ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం.



# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!






అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం. ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అలెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయడం మర్చిపోకండి. రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ప్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.



# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..






సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..








చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది




ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడు తుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.

గుండెకు మంచిది..

ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.




ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో

# వదులైన బట్టలు వేసుకుంటే..





చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది. కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.

లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..








పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి. ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..

స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ



కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.

# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ. 10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.



బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల

# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..

ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాంచ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించీ వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్ లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి



కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హాస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.
ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హాస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు.
హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్కిమెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.
ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.





# నాగ్ వందో సినిమాను రా కార్తీక్ మెప్పించేనా



టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, దర్శకత్వం, నిర్మాణ విలువలు అన్నీ అత్యుత్తమంగా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# షోలేను వందరెట్లు మించిన మూవీ




'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్ట్‌లతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు. 'రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది. బాక్సాఫీస్ వసూళ్లు, సామాజిక ప్రభావం, సినిమాటిక్ గ్రామర్ పరంగా ఈ చిత్రం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఇది మునుపటి సినిమా ప్రపంచాన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుంది. 'మొఘల్-ఎ-ఆజం' వంటి గొప్ప చిత్రాల నుంచి ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ 'ధురంధర్ 2' ముందు కేవలం టీవీ సీరియల్స్ లాగే కనిపిస్తాయి. ఇది ఒక సినిమా మాత్రమే కాదు.. అంతకుమించి. ఒక కొత్త సినిమాటిక్ అనుభూతినిస్తుంది. భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. దర్శకుడు ఆదిత్యధర్ ప్రతిభను ప్రశంచారు.

## మార్చి 27న పెద్ది టీజర్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది'. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కావడానికి సిద్ధమవుతోంది. అయితే, ఇంకా షూటింగ్ మాత్రం కంప్లీట్ కాలేదు. రిలీజ్‌కు మరో ఆరు వారాల సమయం మాత్రమే ఉంది. మరి సినిమా అనుకున్న సమయానికి విడుదల అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో చిత్రబృందం షూటింగ్ పనుల్లో వేగాన్ని పెంచింది. తాజా సమాచారం ప్రకారం, సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. కేవలం మరో పది రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందట. ఈ చివరి షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన సన్నివేశాలతో పాటు, స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించబోతున్నారు. ఇక్కడితో పెద్ది షూటింగ్ కంప్లీట్ అయిపోయినట్టే. ఇదే స్పీడ్‌లో మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్‌గా పెద్ది టీజర్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. అక్కడి నుంచి బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్‌తో ప్రమోషన్స్ స్పీడ్ పెంచనున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు సెన్సేషనల్ చార్ట్ బస్టర్ అయ్యాయి. అలాగే.. స్పెషల్ సాంగ్ కోసం రెహమాన్ అదిరిపోయే మాస్ బీట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ పాటలో చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి ఇద్దరు స్టార్ హీరోయిన్లను రంగంలోకి దింపుతున్నాడట బుచ్చిబాబు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఉస్తాద్‌పై పవన్ ఫ్యాన్స్‌లో ఉత్కంఠ




స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రస్తుతం,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతోంది. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పలేం. ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ప్రేక్షకులకు ఓ మోస్తరుగా అనిపించిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ట్రైలర్‌లోని కొన్ని డైలాగులపై సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోల్స్ కూడా వచ్చాయి. 'ఈ సినిమాను కాపాడేది పవనే' అన్న కామెంట్లు కూడా వినిపించాయి. అయితే ఈ విమర్శలను పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో హరీష్ శంకర్‌పై వచ్చే నెగటివ్ కామెంట్లకు వారు గట్టిగా కౌంటర్ ఇస్తూ దర్శకుడికి మద్దతుగా నిలుస్తున్నారు. ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రీమేక్ అనే ప్రచారం మొదలైన సమయంలో పవన్ ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి కనిపించింది. అప్పట్లో హరీష్ శంకర్‌పై విమర్శలు కూడా వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. సినిమా విడుదలకు దగ్గరపడుతున్న వేళ అభిమానులు దర్శకుడికి పూర్తి మద్దతు ఇస్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం హరీష్ శంకర్ ఎన్నేళ్లుగా ఎదురుచూశాడన్న విషయం కూడా అభిమానులకు తెలిసిందే. సుమారు ఐదేళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ అనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఆలస్యమైంది. మధ్యలో 'మిస్టర్ బచ్చన్' సినిమా కోసం కొంత సమయం వెచ్చించినా, మిగతా కాలం మొత్తం పవన్ సినిమా కోసం వేచి చూశారు. సినిమా ఫలితం ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే, పవన్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని 'ఉస్తాద్ భగత్ సింగ్'ను తెరకెక్కించాడనే నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది.

## వసూళ్లు ఖాయం..ఎంతనేది చెప్పలేను ఉస్తాద్‌పై దర్శకుడు హరీష్ శంకర్



ఈ ఉగాది 'ఉస్తాద్ ఉగాది'గా మారనుందని దర్శకుడు హరీష్ శంకర్ అన్నారు. అగ్రహీరో నుంచి పూర్తిస్థాయి కమర్షియల్ సినిమా వచ్చి చాలా రోజులవుతోంది. ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మిగతా సినిమాలకు ఉన్న టికెట్ రేట్లు మన సినిమాకు తెలంగాణలో రాలేదు. అందుకే ఇది ఎంత వసూళ్లు చేస్తుంది అని నేను చెప్పలేను. రూపాయి ఎక్కువ చేస్తుందా.. తక్కువ చేస్తుందా అని చెప్పలేను. కానీ, ఒక విషయం మాత్రం చెప్పగలను.. ఇది చూసిన తర్వాత 'ఇలాంటి సినిమా వచ్చి చాలా రోజులైంది' అని అందరూ అనుకుంటారు. పవన్ కళ్యాణ్ నుంచి అభిమానులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉన్నాయి. నేను రికార్డులను మనసులో పెట్టుకోలేదు. ఎందుకంటే అవి విడుదల తేదీల ఆధారంగా ఉంటాయి. మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లు మార్చి 26న రావాల్సిన చిత్రం ఇప్పుడు విడుదలవుతోందని అన్నారు. సినిమా కలెక్షన్లు ఎప్పుడూ విడుదల తేదీ పైనే ఆధారపడి ఉంటాయి. సంక్రాంతికి వస్తే ఒకలా, సమ్మర్‌లో మరోలా.. ఏ సినిమా లేకపోతే ఇంకోలా.. ఇలా మారిపోతూ ఉంటాయి. అందుకే నేను రికార్డుల గురించి ఆలోచించట్లేదు. ఎక్కడా డబ్బు వృథా చేయకుండా ఈ సినిమాను తీశాను. ఎడిట్ చేయకముందు ఫస్ట్ హాఫ్ నిడివి 1.19 గంటలంతే. అందులో నుంచి ఫైల్‌లో కొంచెం తీసేశాం. సెకండ్ హాఫ్ కూడా అంతే తక్కువ నిడివి వచ్చింది. అందుకే నాకు ఎడిటింగ్ వర్క్ చాలా తక్కువ అయింది. పవన్ కళ్యాణ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇక చివరి నిమిషంలో ఒక హీరోలాగా ఎంటర్ అయిన మా బావ తమన్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

ఉస్తాద్ ప్రీ ఈవెంట్‌లో కుల ప్రస్తావనక్షమాపణలు చెప్పిన పార్థిబన్'ఉస్తాద్ భగత్ సింగ్' ఈవెంట్‌లో తన స్పీచ్‌లో ఉపయోగించిన పదాలపై నటుడు, దర్శకుడు పార్తిబన్ క్షమాపణలు చెప్పారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో విలన్‌గా నటించిన పార్తిబన్ ఆ ఈవెంట్‌లో మాట్లాడిన స్పీచ్‌పై విమర్శలు వచ్చాయి. తనను తాను వేదికపై పరిచయం చేసుకుంటూ కులం పేరును ప్రస్తావించారు. అలా మాట్లాడినందుకు క్షమాపణలు చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. నేను తప్పు చేస్తే వెంటనే సరిదిద్దుకునే వ్యక్తిని. నిజం చెబుతున్నాను.. ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడలేదు. నేను కులవ్యవస్థను తప్పుపడుతూ ఎన్నో సినిమాలు చేశాను. అలాంటి నేను ఉద్దేశపూర్వకంగా ఎందుకు మాట్లాడతాను. అనుకోకుండా తప్పు జరిగింది. స్పీచ్ మధ్యలో నోరు జారాను. ఇన్నేళ్ల నా అనుభవంలో ఇలా కులం పేరు ప్రస్తావించడం ఇదే మొదటిసారి. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్త పడతాను' అని పార్తిబన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.